తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

సోమవారం

25. 03. 2024

పేజీలు : 08

Follow :



## పర్యావరణహితంగా హోలీ జరుపుకోవాలి

### సింగరేణీయులకు సీఎండీ బలరామ్ శుభాకాంక్షలు

**గోదావరిఖని, మార్చి 24, (జనంసాక్షి):** రంగుల పండుగ హెూలీని సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకోవాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ సూచించారు. సింగరేణి ఉద్యోగులందరికీ ఆదివారం హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండుగ అందరి జీవితాల్లోనూ ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు.అలాగే మనకు..పర్యావరణానికి హాని కలిగించే రసాయనిక రంగులు కాకుండా సహజ సిద్ధమైన రంగులతో పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.



## వెల్లువిరిసిన మతసామరస్యం

### పాదయాత్ర చేస్తున్న హనుమాన్ మాలధారులకు పండ్లు పంపిణీ చేసిన ముస్లిం యువకులు

**బిచ్కుంద మార్చి (జనంసాక్షి)** హిందూ ముస్లింల ఐక్యతను చాటి చెప్పే ఘటన ఒకటి వైరల్‌గా మారింది. అదేంటంటే జుక్కల్ మండలం లోని కేంరాజ్ కల్లాలి గ్రామం నుంచి మద్నూర్ మండలంలోని సలా బత్పూర్ హనుమాన్ ఆలయం వరకు హనుమాన్ సేవా సమితి స్వాముల వారి పాదయాత్ర సందర్భంగా లచ్చన్ గేట్ వద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకుడు అజీమ్ పటేల్ అధ్వర్యంలో దాదాపు వెయ్యి మందికి పైగా స్వాములకు మరియు భక్తులకు పండ్లు పానీయాలు అందజేశారు. అనంతరం హనుమాన్ సేవా సమితి సభ్యులు మాజీ సర్పంచ్ రమేష్ దేశాయ్ అజీమ్ పటేల్ ను శాలువాతో సన్మానం చేశారు. మన దేశ సంస్కృతి సమైక్యతా వాదాన్ని గట్టిగా చాటి చెప్పడానికి మైనారిటీ సోదరులు హిందూ ముస్లిం కలిసి మెలిసి ఉండాలనే భావంతో ఇలాంటి ప్రేమా నురాగాలు ఇంకా బలపడాలని, అనునిత్యం కొనసాగాలని పాదయాత్రలో పాల్గొన్న భక్తులు, జనాలు హర్షం వ్యక్తం చేసి అజీమ్ పటేల్ ను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ మాసంలో

మిగతా 2లో..




## అక్రమ ఇసుకపై ఉక్కుపాదం

### ఎంపీటీసీ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

**బిచ్కుంద మార్చి (జనంసాక్షి):** జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్కుంద మండలంలో గల హజ్గుల్ గ్రామ ఎంపీటీసీ నిత్యం అక్రమ ఇసుక రవాణా చేస్తాడని ఆ గ్రామ ప్రజలు ఆరోపించారు. అయితే జిల్లా ప్రత్యేక అధికారులు గత వారం ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న పలువురి ట్రాక్టర్ లను స్వాధీనం చేసుకున్నామని వారన్నారు. దాంట్లో హజ్గుల్ ఎంపీటీసీ ట్రాక్టర్ ఉందని ట్రాక్టర్ సిబ్బంది వద్ద ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నామని అన్నారు. అంతేగాకుండా అక్రమ ఇసుక రవాణా చేయడమే కాకుండా ఆ ట్రాక్టర్ కు సంబంధించిన ధృవ పత్రాలు కూడా లేవని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ అక్రమ ఇసుక రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ తాజా మాజీ సర్పంచ్ తో కలిసి అక్రమాలకు పాల్పడుతున్నాడని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

**కోనరావుపేట(జనంసాక్షి):** పార్లమెంట్ ఎన్నికల ముందు వేముల వాడ కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు కొనసాగుతూనే ఉంది.. కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయ కులు మాజీ సర్పంచ్ మెరుగు నర్సయ్య,మాజీ ఉపసర్పంచ్ నిరంజన్‌రావు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు విరవెని తిరుపతి,తాళ్లపల్లి ముత్తయ్య గౌడ్ సుమారు 200 మంది కాంగ్రెస్‌లో చేరారు..వారికి ప్రభుత్వ విప్ వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..

## రాజ్యాంగ హక్కులు అందరికీ వర్తింపచేయాలి

2లో

### సమత సైనికదళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్

## సింగరేణి పరిరక్షణకై టీబీజీకేఎస్ పోరాటం

### సంఘ స్టీరింగ్ కమిటి ఛైర్మన్ మిరియాల రాజిరెడ్డి




**గోదావరిఖని(జనంసాక్షి):** సింగరేణి సంస్థ పరిరక్షణకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి పనిచేస్తుందని రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ మిరియాల రాజిరెడ్డి పేర్కొన్నా రు.ఆదివారం గోదావరిఖనిలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో కార్యకర్తల ఆయన సమావేశం లో మాట్లాడారు. కార్మిక హక్కుల సాధనకు దశలవారీ ఉద్యమ కార్యాచరణ అమలు చేయబోతు న్నట్టు వెల్లడించారు. వర్కింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు 30 మంది సభ్యులతో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్టు రాజిరెడ్డి వివరించారు.చర్చల కమిటీ ప్రతినిధులు, కేంద్ర కమిటీ కార్యవర్గ సభ్యులు, వివిధ డివిజన్ల ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు ఉంటారని వెల్లడించారు.కార్మిక సంఘ నిబంధనల మేరకు యూని యన్ కార్యకలాపాలు కొనసాగిస్తూ, కార్మిక వర్గ సంక్షే మం, కార్మిక కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తామని వివరించారు. రాబోవు కాలంలో గని స్థాయి నుంచి కేంద్ర కమిటీ వరకు నూతన నాయకత్వాన్ని ఎన్నుకుం టామని తెలిపారు.ఏప్రిల్ మాసంలో యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్టు ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్టీరింగ్ కమిటీ నాయ కులు నూనె కొమురయ్య, మాదాసి రామమూర్తి, పర్లపె ల్లి రవి, ఎల్.వెంకటేష్, వడ్డేపల్లి శంకర్, చెల్పూరి సతీష్, చెలుకలపల్లి శ్రీనివాస్, పల్లె సురేందర్, సర్వోత్త మ్‌రెడ్డి, పులిపాక శంకర్, బొగ్గుల సాయి, ఉప్పులేటి తిరుపతి, గడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖనిలో జరిగిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానాలను ఆయన వెల్లడించారు.సింగరేణి సంస్థలో కొత్తగా ఉద్యోగాలు కల్పించడానికి అనుగుణంగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలోనే కొత్త గనులు ప్రారంభించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచే విధంగా పోరాట కార్యక్రమాలను చేపడతామన్నారు.కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించడంలో యజమాన్యం వైఫల్యానికి నిరసనగా పోరాట కార్యక్రమాలు చేపట్టాలి, ఇటీవల కాలంలో సింగరేణి సంస్థలో గని ప్రమాదాలు పెరిగిపోతుం డడంపట్ల సమావేశం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.ప్రమాదాల నివారణకు మెరుగైన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.సింగరేణిలో నూతన ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వ రంగంలో కొత్తగనులు సింగరేణి ఆధ్వర్యంలో ప్రారంభించే

మిగతా 2లో..



## సింగరేణి ఉద్యోగులను సన్మానించిన జీఎం..

**గోదావరిఖని, మార్చి 24, (జనంసాక్షి):**
సింగరేణి ఆర్జీ-1 ఏరియా ఇల్లందు గెస్ట్‌హౌస్‌లో ఆర్జీ-1 సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో పదవీవిరమణ,బదిలీపై వెళుతున్న అధికారులను ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ హాజరయ్యారు.బదిలీపై వెళుతున్న పి.నాగేశ్వరరావు, పదవీవిరమణ పొందుతున్న కే.కోటేశ్వర్‌రావును జీఎం చింతల శ్రీనివాస్ చేతులమీదుగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు టి.రాజలింగు, ప్రధాన కార్యదర్శి ఎ.రాంరెడ్డి, కోశాధికారి ఎ.రాజమొగిలి, వైస్ ప్రెసిడెంట్ స్వామి, కూర్మ శ్రీనివాస్, కె.బద్రయ్య, కొల్లూరి శ్రీనివాస్, తిరుపతి, జాని, చింతల సతీష్, కొల్లూరి విజయేందర్, కొండల్‌రావు, గంగరాజు పాల్గొన్నారు.

## 'ఖని'కి చేరిన ఆటో బతుకులు..



**గోదావరిఖని, మార్చి 24, (జనంసాక్షి):**
రాష్ట్రవ్యాప్త ప్రచార యాత్రలో భాగంగా చివరి 10వ రోజున గోదావ రిఖనికి చేరుకోగా, బస్టాండ్ ఏరియా ఆటో యూనియన్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం యూనియన్ అధ్యక్షులు కడాల శ్రీధర్ అధ్య క్షతన సమావేశం నిర్వహించారు.1460 కిలోమీటర్లు తిరిగిన యాత్ర, 24 జిల్లాలను చుట్టుముట్టి గోదావరిఖ నికి చేరుకున్న అనంతరం చిత్ర హీరో ఆటో రవికు మార్, కో యాక్టర్ దార మధు మాట్లాడుతూ ప్రస్తుతం ఆటో వ్యవస్థ, ఆటో కార్మికుల జీవితాలు రోడ్డుమీద పడ్డాయన్నారు.మహిళలకు ఆర్టీసీ ఫ్రీ-టికెట్ ఏర్పాటు చేయడంతో ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు.తద్వారా 55 మంది ఆటో కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని చిత్ర యూనిట్ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రతిపక్షాలు కూడా మౌనంవీడి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు.సమావేశంలో కాసిపేట రాజయ్య, ఆసంపల్లి తిరుపతి, ఎస్.కె.నజీర్, దర్శకుడు నగునూరి విజయ్, కొమురయ్య, లక్ష్మీరాజం,ఎస్కే షరీఫ్, శంకర్, మధు, డోలి సుందర్, సారయ్య,రాజేందర్, ఎర్రశెట్టి శ్రీను, పాని, రవీందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్లివిరిసిన మతసామరస్యం

ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడంతో యావత్తు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో అఫ్జల్, ముబీన్, మెహ్రాజ్, ఫఖ్రు పటేల్, అఖ్తర్ మరియు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణకై టీబీజీకేఎస్ పోరాటం

విధంగా యజమాన్యం కార్యాచరణ ప్రారంభించాలి. బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు జీతాలు పెంచాలి.జీఓ ఎంఎస్ నెంబర్ 22 అమలు పరచాలి.సింగరేణిలో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి.సింగరేణిలోని ఖాళీలను అర్హులైన అంతర్గత అభ్యర్థులకు 80 శాతం రిజర్వేషన్ కల్పించాలి, అర్హత నిబంధనలను సడలించాలి.సింగరేణి వ్యాప్తంగా కార్మిక కుటుంబాలకు రక్షిత మంచినీరు సరఫరా చేయాలి. కార్మికవాడలలో పారిశుధ్యం మెరుగుపరచాలి.సింగరేణి వ్యాప్తంగా సిబిఎస్ఈ స్కూళ్లను ప్రారంభించి, పిజి వరకు ఉచిత విద్యను అందించాలని తీర్మానించారు.

# రాజ్యాంగ హక్కులు అందరికీ వర్తింపచేయాలి

**గోదావరిఖని(జనంసాక్షి):** భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరికీ వర్తింపచేయాలని సమతా సైనికదళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఆదివారం తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న ఆధ్వర్యంలో గోదావరిఖని హెచ్ఎంఎస్ ఆఫీసులో నిర్వహించిన రైతు సమస్యల అవగాహన సదస్సుకి హాజరై మాట్లాడారు. దేశంలోని ప్రజలందరికీ అన్నం పెట్టే రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే దానికి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమేనని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఏజెన్సీ దళిత రైతులకు పుట్టిన భూమిపై హక్కులు లేక,రాజకీయ రిజర్వేషన్ లేక, ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలైనటువంటి బ్యాంకు రుణాలు సబ్సిడీ విత్తనాలు, రైతుబంధు రైతు బీమా మొదలైన పథకాలు అందక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని ఆవేదన చెందారు.ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంత దళిత రైతులకు భూమిపై హక్కులు కల్పించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్అహ్మద్, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర నాయకులు వర్ణ వెంకటరెడ్డి, ఎరుకల రాజన్న,నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం మాజీ అధ్యక్షులు దుర్గం నరసయ్య,దళిత లిబరేషన్ ఫ్లాంట్ నాయకులు మార్వాడి సుదర్శన్, సామాజిక ఉద్యమకారులు పోరెడ్డి వెంకటరెడ్డి ప్రముఖ కవి రచయిత స్నేహ సాహితీ గ్రంధాలయ చైర్మన్ ఏలేశ్వరం వెంకటేష్, సిపిఎం ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కోడిపుంజుల రాజన్న ,రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడి వెంకన్న , రైతులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## అతడి అవయవాలు సజీవం

**శంకరపట్నం(జనం సాక్షి):** యుక్త వయసులో కుమారుని కోల్పోయిన ఆ తల్లిదండ్రులు ఆ కుమారుని అవయవాలను ప్రభుత్వానికి అందజేయడంతో ఆ సహసానికి గ్రామస్తులతో పాటు ప్రభుత్వాధికారులు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ రమాదేవి కుటుంబానికి తనయుడు గాజుల నందన్ ఈనెల 12న మృతి చెంద డంతో కుటుంబ సభ్యులు మృతుడి అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ యాజమాన్యం సహకారంతో గాజుల నందన్ అవయవాలను జీవన్‌దాన్ సంస్థకు అందజేయగా ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి సన్మానించారు. యుక్త వయసులో కొడుకుని కోల్పోయిన తమ కొడుకును పలువురిలో చూసుకోవాలని మనోధైర్యము కలిగించుకొని అవయవాలను దానం చేసినందుకు ఆ ఆ భగవంతుడు శ్రీనివాస రమాదేవి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని కోరుచున్నారు.



## దాడులకు గురైన ఎస్సీ,ఎస్టీలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి..

**సివిల్ రైట్స్-డేలో మంచినీటి సౌకర్యం లేదు..**
**- మహానీయుల జయంతిని జిల్లా కేంద్రంలో నిర్వహించాలి..**
**- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మధు..**

**గోదావరిఖని, మార్చి 24, (జనంసాక్షి):**
పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో అగ్రకులాలు,ఇతర కులాల చేత, కుల వివక్షత, దాడులకు గురైన ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన బాధితులకు ప్రభుత్వం ద్వారా చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని తక్షణమే ఇప్పించాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ), ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ ఉపాధ్యక్షులు కురుమపల్లి, మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, జిల్లా అధ్యక్షులు మాజీ జెడ్పీటిసి లంక సదయ్య, రాష్ట్ర కార్యదర్శి పాల రాజేశం శనివారం పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణాశ్రీ, డిస్ట్రిక్ట్ ఎస్సీ డెవలప్మెంట్ డైరెక్టర్ నాగులేశ్వర్‌కు వినతిపత్రం




అందజేశారు.పెద్దపెల్లి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో ఇతర కులాల వారు, ఎస్సీ,ఎస్టీలను అకారణంగా కొట్టి కులం పేరుతో దూషించిన సంఘటనలో ఇప్పటివరకు కొద్ది మందికి మాత్రమే ప్రభుత్వపరంగా రావలసిన నష్టపరిహారం ఒక్కటి రెండు విడుతలమాత్రమే చెల్లించారని ఆయన అదనపు కలెక్టర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారికి ఇచ్చిన లేఖలో పేర్కొన్నారు.
చాలామందికి మొదటి విడత నష్టపరిహారం కూడా నేటి వరకు రాలేదన్నారు.ప్రతినెల జిల్లాలో నిర్వహిస్తున్న సివిల్ రైట్స్ డేలో కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కలెక్టర్‌కు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.మండలాలలోని గ్రామాల్లో జరిగే పౌరహక్కుల దినోత్సవం నాడు కనీసం కుర్చీలు, ఫ్లెక్సీ కూడా పెట్టడం లేదని, అంతేకాక తాగడానికి కనీసం, మంచినీళ్లు టీ స్నాక్స్ కూడా ఇవ్వడం లేదని అదనపు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఏప్రిల్ 5వ తేదీన భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబుజగ్జీవన్‌రామ్, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావుపూలే, ఏప్రిల్ 14న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్‌కు లేఖలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహిళా విభాగం పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు అరికిల్ల రామలక్ష్మి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సలహాదారులు కోటగిరి పాపయ్య, పెద్దపెల్లి పట్టణ కమిటీ బాధ్యులు బొంకూరి,నవీన్‌బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి సిపెల్లి రవీందర్, తెలంగాణ రైతుకుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోరింకల,సురేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బొసెల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఫంక్షన్ హాళ్లే అడ్డా...

## చోరీలకు పాల్పడిన దొంగల అరెస్ట్

**కరీంనగర్ బ్యూరో, మార్చి 24 (జనం సాక్షి) :**
కరీంనగర్ ఖాన్ పురా కు చెందిన మహమ్మద్ రహీం బొమ్మకల్ ఫ్లైఓవర్ దగ్గరలోని అమ్మనిష్ సెంటర్ నందు జిమ్ ట్రే?నర్గా పనిచేయగా, అట్టి సెంటర్ కు ఈత నేర్చుకోవడానికి వెళ్లిన 12 సంవత్సరాల చిన్న బాలుడితో పరిచయం ఏర్పడగా, ఇద్దరూ తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సులువుగా సంపాదించాలని ఉద్దేశంతో ఫంక్షన్ హాల్స్ నందు దొంగతనాలు చేయుటకు నిర్ణయించుకొని, ఫంక్షన్స్ జరిగే ఫంక్షన్ హాల్స్ యొక్క సమాచారాన్ని రహీం తన స్నేహితుడైన ఆటో డ్రైవర్ మైసన్ బిన్ హది తో తెలుసుకొని, అట్టి ఫంక్షన్ హాల్స్ కు రహీం, చిన్న బాలుడిని తన బైక్ పై తీసుకొని వెళ్లి, అట్టి హాల్స్ ముందు రహీం బైక్ పై బయటే ఉండగా, చిన్న బాలుడు ఫంక్షన్ హాల్స్ లోపలికి వెళ్లి, ఆజాగ్రత్తగా పెట్టిన వారి హ్యాండ్ బ్యాగ్స్ నుండి బంగారాభరణాలు, నగదు దోచుకుని బయటకు వచ్చి రహీంతో కలిసి బైక్





పై పారిపోయేవారు. అలా కరీంనగర్, బొమ్మకల్ , అలుగునూర్ మరియు హుజురాబాద్ లలోని పలు ఫంక్షన్స్ హాల్స్ నందు దొంగతనాలకు పాల్పడి బంగారు ఆభరణాలు, లాప్ టాప్, డబ్బులు చోరీ చేసినారు. అలా చోరీ చేసిన బంగారు అభరణాలలో కొన్నిటిని అమ్మడానికి గాను నిన్నటి రోజున వరంగల్ కు చిన్న బాలుడు మరియు మై సన్ బిన్ హాది లు కలిసి బైక్ పై వెళ్తుండగా, ఎల్ఎండి కాలనీ ఎస్సై బి. చేరాలు గారు సిబ్బందితో కలిసి వారిని పట్టుకుని అరెస్టు చేసి వారి నుండి నాలుగు గ్రాముల బంగారు ఉంగరాలు, రెండు సెల్ ఫోన్లు , ఒక లాప్ టాప్ మరియు మోటార్ సైకిల్ ను స్వాధీన పరుచుకొని నిందితులు ఇద్దరినీ జైలుకు పంపినారు. ఆ తరువాత ముఖ్య నేరస్తుడైన మహమ్మద్ రహీమ్ ను పట్టుకోవడానికి గాను, కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి టాస్క్ ఫోర్స్ సిఐ రవీందర్, ఎస్బిఐ సృజన్ రెడ్డి, కొత్తపెల్లి ఎస్సై సాంబమూర్తి , ఎల్ ఎం డి కాలనీ ఎస్సై చేరాలు ల ఆధ్వర్యంలో 4 బృందాలను ఏర్పాటు చేయగా ముఖ్య నిందితుడైన మహమ్మద్ రహీం దొంగిలించిన బంగారు సొత్తు తో ఏక్కడికైనా పారిపోదామని కరీంనగర్ బస్టాండ్ కు వస్తుండగా జిల్లా పరిషత్ కరీంనగర్ ఆఫీస్ ముందు పోలీసులు పట్టుకొని అతడి దగ్గర నుండి 150 గ్రాముల బంగారు ఆభరణాలను, రెండు సెల్ఫోన్లను స్వాధీన పరుచుకొని రిమాండ్ కు తరలించారు. ముగ్గురు దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎల్ఎండి కాలనీ ఎస్సై బి. చేరాలు, కొత్తపెల్లి ఎస్సై సాంబమూర్తిని, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు కానిస్టేబుల్ శ్రీనివాస్, టాస్ఫోర్స్ సిబ్బందిని కరీంనగర్ సిపి ప్రత్యేకంగా అభినందించినారు.

## వానరం మృతి చెందడంతో అంత్యక్రియలు చేసిన గ్రామస్తులు



**మైటింక్లయిన్ కాలనీ మార్చి 24 (జనం సాక్షి) :** రామగిరి మండలం వెంకట్రా వ ుపల్లి గ్రామ ంలో వానరం మృతి చెంద'దం తో వెంకట్రావుపల్లి గ్రామ ప్రజలు అంత్య క్రియలు నిర్వహి ంచారు. ఆదివారం వాన రం కరెంట్ షాక్‌కి గురైకావడంతో, అపై వేరే వానరాలు వచ్చి దాడి చేయడంతో వానరం తీవ్ర గాయాలు కావడంతో వెం టనే పశువైద్యులు చికిత్స చేసిన కూడ లాభం లేకుండా పోయిందని, దీంతో వానరం మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. తదనంతరం గ్రామస్తులు వానరాన్ని గ్రామశివారులో గుంత తీసి పూడ్చి పెట్టి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపల్లి గ్రామ నాయకులు బండారి లతతిరుపతి, చాట్ల సదానందం, బూడిద సమ్మయ్య, శ్రీరాముల సత్యనారాయణ, శ్రవణ్, శంకర్, కొమురయ్య, నారాయణ, జీపీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## ఆశ్రమంలో పరశురామ్ వర్ధంతి వేడుకలు



**రామగుండం, మార్చి 25, (జనం సాక్షి) :**అంతర్గాం మండలం లోని పెద్దంపేట గ్రామానికి చెందిన అముల పరశురాములు. 34వ వర్ధంతి వేడుకలు ఆది వారం స్థానిక తబిత ఆశ్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన సోదరుడు మండల జడ్పీటీసీ అముల నారాయణ కుటుంబ సభ్యులు ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించి పండ్లు పంపిణి చేసారు. ఆయన జ్ఞపకార్ధం ప్రతి ఏటా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పరశు రాములు తో పాటు. కోలా లక్ష్మణ్ గౌడ్. కొలిపాక మహేందర్ రెడ్డి. బోయపోతు మల్లేష్. సొల్లు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా గాయత్రీ మహా యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమం



**కరీంనగర్ బ్యూరో, మార్చి 24 (జనం సాక్షి)** : కరీంనగర్ లోని రైల్వే స్టేషన్ దగ్గర గల శ్రీమహాయోగిని మాణిక్యేశ్వరి మాత ఓంకార ఆశ్రమంలో అత్యంత వైభవంగా మూడు రోజులు సహస్ర గాయత్రి మహా యజ్ఞము శు క్రవారం ప్రారంభమై ఆదివారం రోజు అత్యంత వైభవ సహస్ర గాయత్రి మహాయజ్ఞము పూర్ణాహుతి కార్యక్రమం , తదుపరి అమ్మవారి పాదపూజ, అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో 1000 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, పూజారి శంకర్ స్వామి, కమిటీ సభ్యులు, మదూరిప్రసాద్, నగునూరి ప్రసాద్, అశోక్, ఆకేనపల్లి నాగరాజు, నగునూరి మహేష్, సతీష్ , సంతోష్ , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు అండగా నిలుస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మంథని, (జనంసాక్షి ) :తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అనారోగ్యములతో బాధపడుతున్న పేద ప్రజలకు సీఎం సహాయక నిధి నుంచి ఎల్ఓసిలు మంజూరు చేయిస్తూ అండగా నిలుస్తున్నారు. రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన శ్రేయస్ కి రూ. 2.50 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. శ్రేయస్ న్యూరో సర్జరీ కి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి 2.50 లక్షల ఎల్ ఓసి మంజూరు చేయించగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆప్త్రులు సహాయకులు ఆదివారం వారికి హైదరాబాద్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. సీఎం సహాయ నిధి ద్వారా ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## గాజుల నందన్ అవయవాలను జీవన్ దాన్ సంస్థకు అందజేసిన శ్రీనివాస్ రమాదేవి



**శంకరపట్నం, మార్చి 24(జనం సాక్షి):**యుక్త వయసులో కుమారుని కోల్పోయిన ఆ తల్లిదండ్రులు ఆ కుమారుని అవయవాలను ప్రభుత్వానికి అందజేయడంతో ఆ సహసానికి గ్రామస్తుల తో పాటు ప్రభుత్వాధికారులు కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం,శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ రమాదేవి కుటుంబానికి ఆదివారం ప్రభుత్వం నుండి సర్టిఫికెట్ డాక్టర్ జి స్వర్ణలత ఇంచార్జ్ జీవన్ దాన్ ప్రోగ్రామ్ అధికారులు అందచేయటం జరిగింది. గాజుల శ్రీనివాస్ తనయుడు గాజుల నందన్ అనే చేతికి అంది వచ్చిన కుమారుడు ఈనెల 12-03-2024 యశోద సికింద్రాబాద్ ఆసుపత్రిలో మృత్యుతో పోరాడి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు గాజుల నందన్ అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ యాజమాన్యం సహకారంతో గాజుల నందన్ అవయవాలను జీవన్ దాన్ సంస్థకు అందజేశారు. ప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతున్న ఈ అవయవాల బహుకరణకై ప్రభుత్వం గాజుల శ్రీనివాస్ రమాదేవి, చెల్లెలు నయన తో పాటు వారు కుటుంబ సభ్యులను ప్రశంసిస్తూ ధృవీకరణ పత్రం ప్రభుత్వం ద్వారా అందజేశారు. ఈ ధ్రువీకరణ పత్రాన్ని జీవన్ దాన్ పిఆర్ఓ మహిపాల్, సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి అవయవాల మార్పిడి సమన్వయకర్త ప్రశాంత్ లు గాజుల శ్రీనివాస్, రమాదేవి, నయన లను శాలువాతో సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. శ్రీనివాస్ రమాదేవి లా సహసోపేతానికి ఆసుపత్రి యజమాన్యం అధికారులు గ్రామస్తులు శోకసముద్రంలో ఉండి యుక్త వయసులో కొడుకుని కోల్పోయిన తమ కొడుకును పలువురిలో చూసుకోవాలని మనోధైర్యము కలిగించుకొని అవయవాలను దానం చేసినందుకు ఆ ఆ భగవంతుడు శ్రీనివాస రమాదేవి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని కోరుచున్నారు.

## అపోహాలు వీడండి నేత్రదానానికి ముందుకు రండి

### నేత్రదాత భూమయ్య సంస్మరణ సభలో వక్తల పిలుపు

### నేత్రదాత కుటుంబానికి సదాశయ అభినందన పత్రం



**రామగిరి, మార్చి 24, (జనంసాక్షి):**అపోహాలు వీడి, మరణాన ంతరం నేత్రదానం చేయడానికి అందరూ ముందుకు రావాలని కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ వెంకటరమణరెడ్డి, సదాశయ ఫౌండే షన్ ముఖ్య సలహాదారులు, సింగరేణి ఎస్ఏంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నూక రమేష్ పిలుపునిచ్చారు.రామగిరి మండలం కల్వ చర్ల గ్రామానికి చెందిన కురుమల్ల భూమయ్య అనే నిరుపేద కూలి ఈనెల 14న అనారోగ్యంతో మృతి చెందాడు. మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి కుటుంబ సభ్యులు భూమయ్య నేత్రాలను దానం చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరి ంచుకుని ఆదివారం కల్వచర్ల లో నేత్రదాత భూమయ్య సంస్మరణ సభను నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి భూమయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. మృతుని నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన భార్య లక్ష్మీ, కుమారుడు, కోడలు కుమార్-సింధు, కూతురు, అల్లుడు స్వరూప-తిరుపతి, సోదరుడు రాజయ్య, మనుమళ్లు, మనమరాళ్లు సుమంత్, కార్తీక్, మన్విత, శ్రీమాన్స్ ను అభినందిస్తూ, వారికి సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా నేత్ర, అవయవ, శరీర దానంపై నూక రమేష్ అవగాహన కల్పించారు. సదాశయ ఫౌండేషన్ సేవలను మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ముంజంపల్లి సర్పంచ్ అశో క్, ఆదివారంపేట సర్పంచ్ మైదం కుమార్,వార్డు మెంబర్ భాగ్యలక్ష్మీ, సదాశయ సభ్యులు కిష్టయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ లోకి 100 మంది చిన్న ఎక్లార గ్రామస్తుల చేరిక

### వేలకోట్ల రూపాయలతో జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గంను అభివృద్ధిచేశా

### జహీరాబాద్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్



**మార్చి 24 జనంసాక్షి మద్నూరు :** జహీరాబాద్ పార్లమెంటు నియోజ కవర్గం పరిధిలో భారతీయ జనతా పార్టీ లోకి చేరికలు ఊపందు కుం టున్నాయి. ఇప్పటికే నియోజకవర్గం పరిధిలో వివిధ పార్టీల నుంచి బిజెపిలోకి వలస బాట పట్టారు. తాజాగా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం చిన్న ఎక్లార గ్రామానికి చెందిన ప్రజలు బీజేపీ మండల అధ్యక్షులు తుకారాం బాతు అధ్యక్షులు కె మాధవరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుండి 100 మంది కార్య కర్తలు జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు బీబీ పాటిల్ సమక్షంలో హైద రాబాద్ లోని ఎంపీ కార్యాలయంలో బీజేపీ లో చేరారు. వారికి ఎంపీ బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు బిజెపి అభ్యర్థి మాట్లా డుతూ జహీరాబాద్ గడ్డపైన కమలం జెండాను ఎగరవేసి, దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్న నరేంద్ర మోడీకి జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఈసారి జహీరాబాద్ నియోజకవర్గం ఎంపీగా గెలుస్తున్నానని ధీమా వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ నలుమూలల చాటారని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సహాయం అందజేత



**బోయిన్ పల్లి మార్చి 23 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన అలు వాల రాకేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయ న కుటుంబ సభ్యులను పరామర్శించి బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో 30వేల రూపా యాల ను ఆర్థిక సహాయం అందజేసిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. ఈ కార్యక్రమంలో బోనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఇసుక టిప్పన్ను పట్టుకున్న ఎస్ఐ శేఖర్ రెడ్డి

**ముస్తాబాద్ మార్చి 24 ( జనం సాక్షి)** ముస్తాబాద్ మండల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ఇసుక టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు